తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
jayabheridaily.com
06-05-2024
సోమవారం
మల్కాజిగిరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
సంపుటి : 01 | సంచిక : 258 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889



# నా సవాల్‌కు మోదీజీ సిద్ధమా?

2లో

రిజర్వేషన్ల అంశంపై మరోసారి ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. తాము రిజర్వేషన్లు పెంచుతామంటే మోదీ రద్దు చేయాలని చూస్తున్నాడని.. ఈ సందర్భంగా మోదీకి రాహుల్ సవాల్ విసిరారు.



# మల్కాజిగిరి లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఘనంగా ఉప్పల్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో....

**జయభేరి, ఉప్పల్ :**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా...మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలో ఉప్పల్ చౌరస్తా లో కేటీఆర్ రోడ్ షో లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, ఎన్నికల ఇంఛార్జి ఎండీ. జహంగీర్ స్థానిక కార్పొరేటర్లు, తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ వచ్చింది

...మిగతాది 2 లో

# యువత ఎటు వైపు

**జయభేరి, వరంగల్, మే 5:**

పార్లమెంట్ ఎన్నికలలో ప్రచారం హోరెత్తుతోంది. మరో వారం రోజుల్లో ఎన్నికల ప్రక్రయ ప్రారంభం కానుంది. గెలుపు ధీమాతో ఉన్న పార్టీలు ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. అయితే తెలంగాణ ఎన్నికలలో ప్రధానంగా యువకులు నిర్ణయాత్మక శక్తిగా ఎదగడం విశేసం. ఈ యువ ఓటర్ల చేతిలో కీలక నేతల భవిష్యత్ తేలనుంది. రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 30 లక్షల ఓటర్లు ఉంటే.. వారిలో 8 లక్షల కొత్తగా నమోదయిన యువ ఓటర్లు ఉన్నారు. దేశంలోనే రికార్డు స్థాయిలో 19.74 కోట్ల మంది యువ ఓటర్లు ఉన్నారు. ఇక

...మిగతాది 2 లో



# ఈనాడు లీడర్ అంటే నరేంద్ర మోడీ




- అబద్ధపు మాటలతో మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మళ్ళీ మోసం చేయడానికి వస్తున్నారు. బీజేపీ వస్తే రిజార్వేషన్లు పోతాయని నీచపు ప్రచారం చేస్తున్నారు. ఆ మాటలు నమ్మవద్దు. అణగారిన వర్గాలని అక్కున చేర్చుకున్న పార్టీ బీజేపీ. ఎంపీగా నన్ను, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా వంశీ తిలక్ ని గెలిపించండి.

**జయభేరి, హైదరాబాద్ :**

రాజకీయ నాయకులు అంటే ఓట్లప్పుడు వస్తారు. మళ్లీ కనిపించరు అనే భావన చాలామందిలో ఉంటుంది. నన్ను పిలిచారు అంటే దానికి మొదటి కారణం నరేంద్ర మోడీ యధా రాజా తన ప్రజా అనట్లు ఆయన మీకు కనెక్ట్ అయ్యారు మీ హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. కాబట్టి వారితోపాటు నాకు కూడా కొంత చోటు దక్కింది. ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది. 65 రోజుల నుంచి రోజుకు 18 గంటల పాటు తిరుగుతున్నాను. ఎక్కడికి పోయినా ప్రతి దగ్గర నువ్వే గెలిచావు అని చెప్తున్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ అభ్యర్థులతో నేను పోల్చుకోనవసరం లేదు.. వారెక్కడ వారి అడ్రస్ ఎక్కడ.. వారి పనితనం ఎక్కడ? వారికి రాజకీయాలంటే కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం బ్రోకరిజం పైరవీలు డబ్బు ఖర్చు పెట్టడం మళ్ళీ సంపాదించుకోవడం తప్ప కాలికి ముల్లు విరిగితే పన్నుతో పీకే సర్వీస్ రాజకీయ నాయకుడు చేయాలని వారికి తెలియదు. పదవి అలంకరణ కోసం కాదు. డాబు దర్పం కోసం కాదు. ఎన్నుకున్న ప్రజలకు సేవ చేయడానికి. మోడీ ఎప్పుడు నేను సేవకున్ని అని చెప్పుకుంటారు. మోడీ బాయ్ బాయ్ అని చెప్పి.. పనులు చేయకుండా ఓట్లు అడగడం లేదు. 365 రోజులు యంత్రంలాగా జ్వరం వచ్చిందని పడుకోకుండా పనిచేస్తున్నారు. మోడీకి ఎందుకు ఓటు వేయాలో ఉక్రెయిన్ లో చదువుకున్న తల్లిదండ్రులని అడగండి.. మోడీకి ఎందుకు ఓటు వేయాలో అభినందన్ తల్లిదండ్రులని అడగాలి. ఒకనాడు ప్రపంచంలో లీడర్ అంటే అమెరికా రష్యా బ్రిటన్ కానీ ఈనాడు లీడర్ అంటే నరేంద్ర మోడీ. నా గురించి మీకు చెప్పాల్సిన అవసరం లేదు అనుకుంటున్న.. తెలంగాణ ఉద్యమకారునిగా రాష్ట్రం కోసం కొట్లాడాను.. ఫైనాన్స్ మినిస్టర్ గా హెల్త్ మినిస్టర్ గా నేను చేసిన సేవలు మీ అందరికీ సుపరిచితమే. నన్ను నిండు మనసుతో ఆశీర్వదించండి మా ఎంపీ ఈయన అని గర్వపడే పద్ధతిలో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను అని ఈటల రాజేందర్ అన్నారు.



# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైంది

- మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మర్లపడ్డారని బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసిఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం అయిపోలేదని... తెలంగాణ పునఃర్నిర్మాణం మిగిలి ఉందని దాన్ని పూర్తి చేయాల్సిన బాద్యత తమపై ఉందని స్పష్టం చేశారు.

**జయభేరి, మంచిర్యాల:**

తెలంగాణలో ఎప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మధ్యలో వచ్చినా, కోసకొచ్చిన బిఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మంచిర్యాలలో శనివారం బస్సుయాత్ర రోడ్ షో తో ప్రచారం నిర్వహించిన కేసీఆర్ రాత్రి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వీణవంకలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంట్లో బస చేశారు. ఆదివారం మద్యాహ్నం హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కేసీఆర్ , అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడానికి

...మిగతాది 2 లో

# తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

- రాబోయే నాలుగు రోజులు భారీ వర్షాలు- పిడుగుపాటు హెచ్చరికలు జారీ
- ఏపీ, తెలంగాణకు వాతావరణ శాఖ కూల్ న్యూస్ చెప్పింది. తెలంగాణ ఈ నెల 9 వరకు, ఏపీ రాబోయే రెండ్రోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది.



**జయభేరి, హైదరాబాద్ :**

ఎండలతో అల్లాడిపోతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది. రాబోయే మూడు, నాలుగు రోజులు ఏపీ, తెలంగాణలో వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు పడతాయని హెచ్చరించింది. ఇవాళ తెలంగాణలోని పలు జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. దీంతో ప్రజలకు ఎండల నుంచి కాస్త ఉపశమనం లభించింది. జనగామ జిల్లాలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లాలో సైతం ఈదురుగాలుతో వర్షం పడింది. ములుగు, నల్గొండ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. అకాల వర్షాలతో కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇవాళ్టి నుంచి ఈ నెల 9వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని

...మిగతాది 2 లో

jayabheridaily.com

ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## రిజర్వేషన్లపై నా సవాల్‌కు ప్రధాని మోదీజీ సిద్ధమా?

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల అంశాన్నే ప్రధాన అస్త్రంగా చేసుకుంది. తాజాగా తెలంగాణ పర్యటనలో ఆ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ అదే అంశాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. రిజర్వేషన్ల అంశంపై సవాల్ చేశారు. రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగిస్తామని ప్రధాని మోదీ హామీ ఇవ్వగలరా? అని సవాల్ విసిరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని నిర్మల్ జిల్లాలో ఆదివారం జన జాతర సభ నిర్వహించారు. ఈ సభలో రాహుల్ మాట్లాడుతూ.. జాతీయ అంశాలనే ప్రధానంగా ప్రస్తావంచారు. 'మోదీ రిజర్వేషన్ల వ్యతిరేకి. రిజర్వేషన్లను తొలగించాలని మోదీ ప్రయత్నిస్తున్నారు. రిజర్వేన్షన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించడం చాలా కీలకమైన అంశం. రిజర్వేషన్లను పెంచుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చింది. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తామని ప్రధాని మోదీ ప్రజలకు చెప్పాలి' అని కోరారు. 'మోదీ ఇప్పటి వరకు తన ప్రసంగాలలో ఎక్కడా కూడా రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తామని చెప్పలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లను పెంచుతుంది' అని రాహుల్ తెలిపారు. ఈ ఎన్నికలు రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయి. ఒకవైపు రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్ ఉంది. మరో వైపు రాజ్యాంగాన్ని మార్చే సమూహం ఉంది' అని వివరించారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తుందని రాహుల్ పునరుద్ఘాటించారు. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తాడు అని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం వల్లనే ప్రజలకు హక్కులు సంక్రమించాయని గుర్తుచేశారు. పేదల హక్కులను హరించి ధనికులకు ప్రయోజనం చేకూర్చడమే బీజేపీ లక్ష్యమని విమర్శించారు. 'పెద్దలకు బీజేపీ రుణమాఫి చేస్తే మాత్రం ఎవరూ అడగటం లేదు. రైతులకు రుణమాఫీ చేస్తామంటే మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు' అని రాహుల్ గాంధీ తెలిపారు. తెలంగాణలో పాలనపై రాహుల్ స్పందిస్తూ.. 'తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నాం. ప్రతి మహిళకు రూ.2,500 బ్యాంక్ ఖాతాలో వేస్తున్నాం. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఈ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలనుకుంటున్నాం. ఆదివాసీలకు భూములపై హక్కులు కల్పించబోతున్నాం. ఢిల్లీలో కూడా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం ఇండియా కూటమి ప్రజాస్వామ్యాన్ని కాపాడే సమూహం' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు రాహుల్ కొన్ని హామీలు ఇచ్చారు. 'కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కులగణన, ఆర్థిక సర్వే చేస్తాం. బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి మేం కట్టుబడి ఉన్నాం' అని వివరించారు. ప్రస్తుతం ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని ప్రకటించారు.

## మల్కాజిగిరి లో గులాబీ జెండా..

కష్టాలు తెచ్చింది. 24 గంటలు కరెంటు పోయింది తాగునీటి సమస్య వచ్చింది. ఇన్వర్టర్లు జనరేటర్ల కాలం వచ్చింది. సెంట్రల్ గవర్నమెంట్ ఫ్లై ఓవర్ నిర్మాణం వంటి పనులు, తీసుకున్న ఉప్పల్ కారిడార్, అంబర్ పేట ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు నత్త నడకన నడుస్తున్నాయి. మతం పేరు మీద రాజకీయం దేవుని అడ్డం పెట్టుకొని రాజకీయం చేసేది బీజేపీ. తెలంగాణలో 10 12 సీట్ల లో బీఆర్ఎస్ ని గెలిపించండి రాబోయే ఆరు నెలల్లో కేసీఆర్ గారు రాష్ట్ర రాజకీయాన్ని శాసిస్తారు. కేసీఆర్ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి గుడి కట్టినారు ఆధునిక దేవాలయాలు నిర్మించారు. నిత్యవసర సరుకులు అన్ని ఫిరమయిందంటే కారణం మోడీ... పార్లమెంట్లో మన గలం వినిపించాలంటే, మన ఎంపీ లను గెలిపించాలి. అహ కారంతో విర్రవీగుతున్న కాంగ్రెస్ బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పార్లమెంటు కు పంపాలి. వద్దురో కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారు. ఆరు గ్యారెంటీలు అమలు కాలేదు. రేవంత్ సర్కారు ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా వచ్చిందా? మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజలు ఆలోచించాలి. అసలైన మార్పంటే ఏంటో చూపాలి. కేసీఆర్‌కు అండగా నిలబడాలి.. 6 గ్యారంటీలు అమలు చేయడం చేతకాక తిట్లు, దేవుడి పై ఒట్లు. హిందువుల ఆస్తి ముస్లింలకు పంచుతారని బీజేపీ దుష్ప్రచారం చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేస్తారని కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేస్తోంది. ఒకర్నొకరు తిట్టుకుంటూ బీఆర్ఎస్ పార్టీని నిందిస్తున్నారు. కాంగ్రెస్ ఓట్లు అడిగేముందు ఆరు గ్యారెంటీ లు, ఎన్నికల హామీల గురించి మాట్లాడాలి. 2014 బడే భాయ్ మోసం చేసిండు.. 2023 చోటే భాయ్ మోసం చేసిండు. జిల్లాల్లో ప్రజలు మోసపోయిన్రు.. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఏదో చేస్తారనుకున్నారు. ఇప్పుడు హైదరాబాద్‌లో పరిస్థితి ఏమైంది.. కొత్త పెట్టుబడులు తెచ్చే మొఖం లేదు.. ఉన్న కంపెనీలే తరలిపోతున్నాయి. మెడల పేగులు వేసుకుంట.. జేబుల కత్తెర పెట్టుకుంట అని అంటాడు.. ముఖ్యమంత్రి అట్ల మాట్లాడుతాడా? లంకె బిందెలు ఉన్నాయకున్నా అంటాడు? లంకె బిందెల కోసం పచ్చి దొంగలు కదా తిరుగేది? ఈరోజు నిర్మల్ లో రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారంటీలు అమలు చేసినమంటూ సిగ్గులేకుండా అబద్ధాలు చెప్తుండు. మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా ప్రజా క్షేత్రం లో ఉన్నాను. ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. కరోనా కష్టకాలంలో ప్రజలను ఆదుకున్నాను. ఇప్పుడు కేసీఆర్ ఆశీర్వదించి నాకు మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ గా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. దయచేసి ఒక్క అవకాశం ఇచ్చి, ఆశీర్వదించండి. భారీ మెజారిటీతో గెలిపించండి. ఎందుకంటే మల్కాజిగిరి పార్లమెంట్ ప్రజల మీద ప్రేమ లేని వారికి, పరిపాలన అంటే తెలియని వాళ్లకు, ఎక్కడో హుజురాబాద్, తాండూరు లో ఉండే వాళ్లకు, కరోన కష్టకాలంలో ప్రజలను పట్టించుకోని బీజేపీ, కాంగ్రెస్ నాయకులను నమ్మొద్దు అన్నారు. తెలంగాణ రాష్ట్రంను అద్భుతంగా అభివృద్ధి చేసినది కేసీఆర్. హైదరాబాదును విశ్వనగరంగా తీర్చి దిద్ది, ప్రపంచ పటంలో నిలిపినది కేటీఆర్. హైదరాబాదులో 10 ఏళ్ల ముప్పై ఆరు ఫ్లైఓవర్లు కట్టినారు. ఎల్బీనగర్, ఉప్పల్ లో స్కై వేలు అండర్ పాసులు నిర్మించారు. ఆరు గ్యారెంటీ లలో ఐదు గ్యారంటీలు అమలు చేసినమంటూ సిగ్గులేకుండా అబద్ధాలు చెప్తుండు. మే 13 న జరిగే మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో EVM ప్యాడ్ లోని సీరియల్ నెం. 4 పై నొక్కి కారు గుర్తుకి ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళలు, అభిమానులు, తదితరులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు చల్లటి కబురు

వాతావరణ శాఖ ప్రకటించింది. మే 6న ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి, మేడ్చల్, ఖమ్మం జిల్లాల్లో పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో పాటు ఆదిలాబాద్, మంచిర్యాలు, ఆసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల , జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో పలు జిల్లాల్లో 46 డిగ్రీల పైబడి ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఎల్లుండి (మంగళవారం) రంగారెడ్డి, సిద్దిపేట, భువనగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఖమ్మం, సిద్దిపేట, కొత్తగూడెం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో మోస్తరు వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. బుధ, గురువారాల్లో పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీగా వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీంతో పాటు వడగాల్పులు తీవ్రంగా ఉంటాయని చెప్పారు.

ఏపీలో రాబోయే రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. కోస్తాంధ్ర, రాయలసీమ, యానంలో రేపు మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులతో , ఈదురుగాలులు గంటకు 3040 కి.మీటర్ల వేగంతో వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అలాగే పలు ప్రాంతాల్లో వేడి, తేమతో అసౌకర్యమైన వాతావరణం ఉందని చెప్పారు. అలాగే మంగళవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఒకటి రెండు చోట్ల గంటకు 4050 కి.మీ వేగంతో ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.

# పెరిగిన ప్రచార హోరు..
# సొమ్ము చేసుకుంటున్న జనాలు...

**నేతల తాకిడితో భాగ్యనగరం అట్టుడికి పోతున్న వేళ... ఒక స్టాండ్ చెయ్ నుంచి పల్లె దాకా ప్రజలు చాలా బిజీగా ఉన్నారు... ఎన్నికలు వస్తే చాలు పండుగ వాతావరణమే అన్నట్టుగా సాగుతున్న ప్రచార హోరు ఇప్పుడు ప్రజలకు కూలీ దొరికి కడప నిండా మెతుకులు తినే భాగ్యం దక్కింది. పొద్దున ఒక పార్టీకి జై కొడతానికి వెళ్లారు మధ్యాహ్నం మరొక పార్టీకి జై కొట్టడానికి వెళ్లారు సాయంత్రం ఇంకో పార్టీకి జేజేలు కొట్టడానికి వెళతారు. మొత్తానికి రోజుకు 1000 రూపాయలు సంపాదించుకుంటే అంతకంటే కావాల్సింది ఏముంది అన్న రీతిలో ఓటర్లు వలస కూలీలుగా మారిపోతున్నారు. మెజారిటీతో గెలుపొందల అనే ఉద్దేశంతో ఎంతటి నీచనికైనా జిగదారుతున్నారు... ఓటర్లదా తప్పు డబ్బులు పనిచేయని నాయకులదా తప్పు అసలు విషయం ఏంటో తెలుసుకుని ప్రయత్నం చేద్దాం 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ...**

✍ జయభేరి, హైదరాబాద్ :

పార్లమెంటు ఎలక్షన్స్ దగ్గరికి వస్తున్నా కొద్దీ పార్టీ అధినేతలు తెలంగాణలో బాగా వేసి ఎలాగైనా తెలంగాణలో ఎంపీ సీట్లు అత్యధిక మెజారిటీతో గెలవాలని రాజకీయ పార్టీ నేతల దగుల్ బాజీ పనికి పరాకాష్టగా మారుతుంది. స్వతంత్ర భారతావనిలో సంక్షేమ పథకాలు ఫ్రీగా అందిస్తున్నామంటే క్యూ కట్టే జనం తీరు చూస్తే జాలేస్తోంది.. ఆర్థిక భారంతో చితికి పోతున్న ప్రజలు ఉచితలకు ఎగబడి క్యూ లైన్ లో రేషన్ షాప్ దగ్గర క్యూ కట్టే లైన్లు ఇందుకు సాక్ష్యం... ఒక ఉచిత పథకాలకి కాదు ఆయా పార్టీలు అధికారం లోకి రావడానికి ఎంతటికైనా దిగజారుడు పనులు చేసే వీలును కల్పిస్తూ ప్రజలను బిచ్చగాళ్లుగా చేస్తున్నారు. ఇక్కడ రాజకీయ నాయకులుగా తప్పు!? ప్రజలదా! అని ఆలోచిస్తే....



ప్రజలది ముమ్మాటికీ అసలు కానే కాదు అని చెప్పవచ్చు. అలా అని ప్రజలు అంత అమాయకులు ఏమి కాదు.. రాజకీయ నాయకుని కంటే చాలా తెలివైన వారు. ఎందుకంటే వచ్చేది మేమెందుకు కాదంటాం గెలిచిన తర్వాత వాళ్ళు పెట్టిందంతా డబుల్ గా దోచుకోరా... అనే వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.. అంటే రాజకీయ నాయకులు మలిన పడిపోయారనేది స్పష్టంగా చెప్పాల్సిన అవసరం లేదు.. సామాజిక రాజకీయ విశ్లేషణ మనకంటే ఎక్కువగా ప్రజలే చేస్తారు.. మానుతున్న కాలానికి ప్రజలు మారుతున్నారు ఆర్థిక భారం పెరిగిపోతుంది ఇలాంటి తరుణంలో రాజకీయాలు కూడా మారుతున్నాయి ఆర్థికంగా ఖర్చు పెడితేనే గెలుస్తారు అనే నిజం నగ్నసత్యంగా బహిర్గత రహస్యంగా వెలుగుతోంది. ఎమ్మెల్యే గెలవాలంటే ఇంత ఖర్చు పెట్టాలి ఎంపీగా గెలవాలంటే ఇదిగో ఇంత ఖర్చు పెట్టాలి అనే విధంగా ఒక్కో సీటుకు ఒక్కో రేటు.. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అదే రీతిన పార్టీ అభ్యర్థులు అదే తోవలో పయనిస్తున్నారు.. ఎందుకు అనుగుణంగానే ప్రజల్ని తమ వైపు తిప్పుకోవడానికి వలస కూలీలుగా ప్రచారంలో వాడుకుంటున్నారు.. ఓ బడా నాయకుడు వస్తుందంటే ఆ కాలనీలో ఉన్న మహిళలందరూ జనసంఖ్యను చూపించుకోవడానికి కూలీలుగా మాట్లాడుకొని మీటింగ్ కు 200 చొప్పున ఏ నాయకుడొచ్చినా అదే జనం కనిపిస్తున్నారు.. అంటే ఫలానా ముఖ్యమంత్రి కొడుకు వస్తున్నాడు ముఖ్యమంత్రి వస్తున్నాడు ఫలానా జాతీయ నాయకుడు ఇక్కడికి వస్తున్నాడు అక్కడ ప్రముఖ నాయకుడి మీటింగ్ ఉంది ఇలాంటి సందర్భాలలో చుట్టుపక్కల ఉన్న మహిళలను చోటా లీడర్లుగా చాలా మనవుతున్న మహిళలు కొందరు కాలనీలలో ఉన్న మహిళలని గ్రామాలలో ఉన్న మహిళలని చుట్టుపక్కల వాళ్లను అందర్నీ పోగేసుకొని ఈ ఒక్కొక్కరికి ఇంత చొప్పున డబ్బులు మాట్లాడుకొని ఒక పెద్ద మొత్తంలో అమౌంట్ తీసుకొని వచ్చి నిర్లజ్జగా ని సిగ్గుగా పైసలను పంచుతూ మీటింగులకు జరభాను సమీకరిస్తున్నారు.. నిజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించినట్టుగానే ప్రజలు ఎప్పుడైతే తెలివిగా ఆలోచించి తమ బ్రతుకులను బాగు చేసుకోవడానికి ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకుంటారో అప్పటివరకు నా పోరాటం ఆగదు అని అన్న మాటలు ఇప్పటికీ సజీవంగానే ఉంటున్నాయి...

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంత పవిత్రమైందో ఎంత విలువయిందో ఈ ప్రజలకు తెలిసిన మారరు మారకుండా ఉండేలా చేసిన ఘనత ఆయా రాజకీయ పార్టీలది ఆయా నాయకులది...ప్రజలు ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకుంటారు ఒకవేళ ఓటు వేయకపోతే మేం జనాభా లెక్కలో లేమా..!? మా ఓటు ఎందుకు లేదు!? మా ఓటు ఎవరు వేశారు!? అంటూ ప్రశ్నించే తత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తెలిసినంతగా నగర పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి తెలియదేమో... అలా అని ప్రజలు డబ్బులు తీసుకోకుండా ఓటు వేయరు... వాళ్ళని డబ్బులు తీసుకునేలా చేసింది రాజకీయ నాయకులే... ఈ సో కాల్డ్ పార్టీ నేతలే... మేము అధికారంలోకి వస్తే అది చేస్తాం ఇది చేస్తాం మీకు అదృష్టం మీకు ఇది చేస్తాం అని చెప్పే దౌర్భాగ్యపు పాలనలో రాజకీయ నాయకులు వేసే ఉచిత పథకాలకు ప్రజలు బందీలుగా మారిపోయి బానిసలుగా బతుకుతున్నారు.

ప్రతిదీ డబ్బుతోనే కొనుక్కుందాం అనుకునే ఆలోచనలు ఇకనైనా మానుకోవాలి. ప్రజాస్వామ్యంలో ఎలక్షన్ అంటే స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో సాగేలా ఈ నాయకులకు తెలిసేలా ఎలక్షన్ కమిషన్ పనిచేస్తున్న తీరుమారని నేతలను చూస్తే జాలేస్తోంది... గతంలో ఎంతోమంది ఉన్న ఆస్తులు అమ్ముకొని ఎలక్షన్ లో పెట్టి ఓడిపోయిన తర్వాత లబోదిబోమని మొత్తుకొని తిరిగి డబ్బులు ఇవ్వమని ప్రజల్ని అడిగిన దాఖలాలు లేకపోలేదు... అలా కాకుండా ఉన్న ఆస్తులు అమ్ముకొని రాజకీయంలో గెలిచి కోట్ల రూపాయలు సంపాదించుకున్న నేతలు లేకపోలేదు.. మొత్తానికి రాజకీయ ఎన్నికలు వచ్చాయంటే ప్రజలకు కొన్ని రోజులు పని దొరుకుతూ కడుపునిండా తిండి దొరికి నచ్చింది తాగే పరిస్థితి నేతలే కనిపిస్తున్నారు... ఇది ప్రజాస్వామ్యం రాజకీయ పార్టీలకు ఇచ్చిన వరము శాపము తెలియదు కానీ ఓటర్లు నీరు చాలా తెలివైన వాళ్ళు అని చెప్పక తప్పదు..

ఇప్పటికైనా ప్రజలు ఒకసారి ఆలోచించాలి తమ బాధ్యతను గుర్తించుకొని మారాలి అని అంటే ప్రజలు అర్థం చేసుకుంటారో తెలియదు కానీ రాజకీయాల నాయకులే మారిన క్షణాన ప్రజలు యధావిధిగా తమ పని తాము చేసుకుంటూ ముందుకు వెళతారు. మొత్తానికి జేబులు నింపే పని రాజకీయ నాయకులు చేస్తుంటే నింపుకునే పని ప్రజలు చేస్తున్నారు.. కానీ ఇది మంచి పద్ధతి కాదు. ప్రజాస్వామ్యం అంటే ఇది కాదు. కనీస పరిజ్ఞానం లేని రాజకీయ నేతలు కూడా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే ఒక్కొక్కసారి జాలేస్తోంది..



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైంది

సింపుల్ మాట...మనోళ్లకు అలవాటు.. జర మంచిగ కాగానే ఉబ్బుడు... జర ఎటమటం కాగానే చంపుడు... అలానే కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అనగానే అత్యాశకు పోయి ఓట్లు వేసి కాంగ్రెస్ గెలిపించారని తెలిపారు. తద్వారా తెలంగాణ ప్రజలు మర్లపడ్డారని తెలిసిపోయిందన్నారు. ఇది తాత్కాలికంగా సెట్ బ్యాక్ మాత్రమేనని, రాజకీయాల్లో ఉండేవారికి గుండెనిబ్బరం ఉండాలి.. గెలిచినా ఓడినా ప్రజల కోసం పనిచేస్తామని తెలిపారు. మనం పనిచేసే బాకీ ఉంది. మనకే భవిష్యత్తు ఉందన్నారు కాంగ్రెస్ అధికారంలలోకి వచ్చిన నాలుగైదు నెలల్లోనే తెలంగాణను ఆగం చేసిందని కేసిఆర్ ఆరోపించారు. జరుగుతున్న పరిణామాలు చూస్తే బాధ కలిగించింది.. కన్నీళ్ళు వచ్చాయని కేసిఆర్ ఆవేధన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ స్వల్ప వ్యవదిలోనే ఇంత వ్యతిరేకత మూట కట్టుకుందనుకోలేదన్నారు. కోసముట్టే ప్రభుత్వం కాదన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఐటి పరిశ్రమల రంగంలో తెలంగాణ కు బ్రహ్మాండంగా పెట్టుబడులు వచ్చేది...నరేంద్ర మోడీ అసూయ పడేలా పెట్టుబడులు వచ్చాయి.. కానీ ఈరోజు వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టే కంపెనీ మద్రాస్ వెళ్లిపోయిందన్నారు. అల్యూమినియం అండ్ ప్లాస్టిక్ ఇండస్ట్రీకి కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కోతలు పెడుతుందని తెలిపారు. 24 గంటలు నిరంతరాయంగా కరెంట్ , 365 రోజులు నీటిసప్లై చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలపై ప్రేమలేదు కాబట్టే ఇలాంటి దుర్మార్గాలు బయటకు వస్తున్నాయి. మళ్లీ మనం వస్తేనే ఇలాంటి సమస్యలు పరిష్కారం అవుతాయని మనం బాగపడుతామన్నారు.

తెలంగాణలో నిరర్థకమైన ప్రభుత్వం ఉండడంతో కేంద్రం ఆడుకుంటుందన్నారు కేసిఆర్. గోదావరి నీళ్ళు తమిళనాడు, కర్నాటకకు తరలించుకుపోయే ప్రతిపాదనను కేంద్రం పంపింది.. దానిపై సీఎం కుయ్యి లేదు.. కుక్కు లేదు.. నేనున్నప్పుడు ప్రతిపాధన పంపితే గోదావరి వాటర్ లో తమ వాటా ఎంటో తేల్చుమని చెప్పానని వాటా తేల్చేదాకా లక్ష మీటింగులు పెట్టినా నేను రాను ఏం పీక్కుంటవో పీక్కోమని చెప్పానని స్పష్టం చేశారు. ఇప్పుడు నిరర్థక ప్రభుత్వం ఉండటంతో మళ్ళీ ఇప్పుడు ఆ ఫైల్ తో ఇష్టమొచ్చినట్లు ఆడుకుంటున్నారని తెలిపారు. పార్లమెంట్ లో మనోళ్లే 1214 మంది ఉంటే నీళ్లు ఎట్లా తీసుకుపోతవని మనోళ్లు గొంతుపట్టుకుంటారని తెలిపారు.

అకాల వర్షాలు, ప్రకృతి విపత్తుల నుంచి రైతులు బయటపడేలా ఓ కొత్త ఆలోచన చేసినామని కేసిఆర్ తెలిపారు. ముందుగా ఎరువుల బస్తాలు ఉచితంగా ఇద్దామని అనుకున్నాం.. కానీ ఎరువులివ్వడం కంటే... డబ్బులు ఇస్తే బాగుంటుందని కొందరు నిపుణులు సూచించారు. ఆ డబ్బులకు రైతులే యజమానులు కావాలని చెప్పారు. ఆ ఆలోచన నుంచి దేశంలోనే మొదటిసారిగా రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. బ్యాంకులో సర్కారు డబ్బులేస్తే నేరుగా రైతు ఖాతాల్లోంచి తీసుకునే వీలు కల్పించామని చెప్పారు. రైతుబంధుతో పాటు, నిరంతర విద్యుత్, కాళేశ్వర ప్రాజెక్టుతో సాగునీళ్ళు ఇచ్చామని, రైతు దురదృష్ట వాశాత్తు చనిపోతే 5 లక్షలు ఇచ్చేలా రైతు బీమా తెచ్చామని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేలా ఏర్పాటు చేసి రికార్డు స్థాయిలో 3.5 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి పంజాబ్ తలదన్నే స్థాయికి మన రైతులు చేరుకున్నారు. అలాంటి రైతులకు రైతుబందు పెట్టుబడి సహాయం సకారంలో ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతోపాటు కోతలు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ యత్నిస్తుందని ఆరోపించారు. ఈనెల 9 తారీఖు వరకు రైతుబందు వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. రైతు బందు ఎప్పుడు ఇవ్వాలని రైతులు పంట అమ్ముకునే సమయంలో ఇవ్వాలా అని ప్రశ్నించారు.

## యువత ఎటు వైపు

తెలంగాణలో చూస్తే యువ (పురుష) ఓటర్లు 64 లక్షల 89 వేల 502 కాగా.. యువ (మహిళ) ఓటర్లు 63 లక్షల 93 వేల 703గా ఉన్నాయి. 18 నుంచి 39 ఏళ్ల వయసున్న వారు కోటి 28 లక్షల 83 వేల 205 మంది ఉన్నారు. ఇలా యువ ఓటర్లు ఎక్కువగా ఉన్నందున చాలా సెగ్మెంట్లలో అభ్యర్థుల గెలుపోటములను ప్రభావితం చేసే అవకాశం ఉంది. దీంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు యువమంత్రాన్ని జపిస్తున్నారు. రాష్ట్రంలో యువ ఓటర్లను ఆకర్షించడానికి వివిధ పార్టీల నేతలంతా విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. యువ ఓటర్లతో మాట్లాడేందుకు యువ నాయకులను రంగంలోకి దించారు. ఇలా అన్ని పార్టీలు యువతను టార్గెట్ చేయగా.. వారు ఎటువైపు మొగ్గు చూపుతారో అని ఆసక్తిదాయకంగా మారింది. ప్రధానంగా యువ ఓటర్లు తమకు ఉన్న సమస్య నిరుద్యోగం. నిరుద్యోగులను ఆదుకుంటాం, వాళ్లకి అవి చేస్తాం..ఇవి చేస్తాం అంటూ పనికిరాని హామీలనిస్తూ వాళ్లను ఇన్నాళ్లూ వాడుకున్నారు రాజకీయ నేతలు. నిరుద్యోగ సమస్యపై చిత్తశుద్ధితో పనిచేసే లీడర్ కోసం యువ ఓటర్లు ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో నిరుద్యోగుల సంఖ్య ఏటికేడూ పెరుగుతూనే ఉన్నది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 37 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ అప్పటి బీఆర్ఎస్ పార్టీ నిరుద్యోగులను నిలువునా మోసం చేసింది. కేవలం ప్రకటనలకే పరిమితం అయిన ఉద్యోగాలను నమ్ముకుని నిరుద్యోగ యువత ఆగం అయిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లలో లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతున్న నాటి కేసీఆర్ ప్రభుత్వం చేసింది మాత్రం 46 వేలు మాత్రమే అని గణాంకాలు చెబుతున్నాయి. ప్రతి ఏటా లక్షల మంది డిగ్రీలు పూర్తి చేసినప్పటికీ ఆ స్థాయిలో ఉద్యోగావకాశాలను ప్రభుత్వం కల్పించలేకపోయిందనే విమర్శలొచ్చాయి అప్పట్లో. డిగ్రీలు పూర్తి చేసిన 33.90 లక్షలమంది వన్ టైం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ప్రభుత్వ వెబ్ సైట్ లోనే స్పష్టం చేసింది అప్పట్లో. ఓకేషనల్ కోర్సులు పూర్తి చేసిన వారు సుమారు 3 లక్షలకు పైగా ఉన్నారని సమాచారం. ఒక్క ఏడాది కాలంలోనే రాష్ట్రంలో నిరుద్యోగ సగటు 2.2 శాతం పెరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.


అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలలోనే కాంగ్రెస్ యువ ఓటర్ల మద్దతును పొందింది. వేలాది ఖాళీల భర్తీకి గ్రూప్ 1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు జారీ చేశామని, జూన్ లో ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మరో 50 వేల ఖాళీలకు నోటిఫికేషన్లు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రిక్రూట్‌మెంట్ డ్రైవ్ లు చేపట్టడంలో విఫలమైన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై యువతలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీనికి తోడు 2022లో టీఎస్పీఎస్సీ గ్రూప్1, ఇతర నియామక పరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ కావడం, పరీక్షల రద్దు బీఆర్ఎస్ పై ఆగ్రహానికి మరింత ఆజ్యం పోశాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా ప్రభుత్వ శాఖల్లో రెండు లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని, యూపీఎస్సీ తరహాలో 2025 నుంచి వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, టీఎస్పీఎస్సీ బోర్డును ప్రక్షాళన లాంటి హామీలతో కాంగ్రెస్ యువ ఓటర్ల మద్దతును పొందింది. ఇక కాంగ్రెస్ 'యువరోషిణి' కార్యక్రమం కింద స్టార్టప్ లకు రూ.5,000 కోట్ల కార్పస్ ను కేటాయించాలని ప్రతిపాదించింది. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కూడా యువ ఓటర్లను ఆకట్టుకోవడానికి కసరత్తులు చేస్తున్నాయి.. జాబ్ క్యాలెండర్, ఇతర నిరుద్యోగ సమస్యలపై ఫోకస్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి.

కానీ బీఆర్ఎస్, బీజేపీలు పదేళ్ల కాలంలో నిరుద్యోగులను మోసం చేశాయనే భావనలో ఉన్నారు యువ ఓటర్లు. అధిక శాతం యువ ఓటర్లు కాంగ్రెస్ విధానాల పట్ల సంతృప్తిగా ఉన్నారని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

# మాకు ఫ్రీ బస్ వద్దు..
# మహిళల ఆవేదన

- ఎన్నికల కోడ్ను ఉల్లంఘించిన కాంగ్రెస్ నాయకులు
- ట్రాఫిక్ తో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు వాహనాదారులు
- కాంగ్రెస్ సమావేశాలకు కార్యకర్తలు కరువు
- డబ్బులు ఇచ్చి మహిళలను పోగు చేసిన నాయకులు

**జయభేరి, మే 5:**



కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో డబ్బుల పంపిణీ దర్జాగా జరిగింది. ఆదివారం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మూడు చింతలపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలోకి మహిళలను, ప్రజలను పంపించారు. ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ డబ్బులు పంపిణీ చేశారు. అధికారంలో ఉన్నామన్న ధైర్యంతో డబ్బులు పంపిణీ కార్యక్రమాన్ని సాక్షాత్తు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఎంచుకున్నారు. ఇట్టి సంఘటనపై ఎన్నికల అధికారిగా విధులు నిర్వహిస్తున్న మండల తాసిల్దార్ ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చేదు అనుభవం ఎదురైంది. కార్నర్ మీటింగ్ లో సునీత మహేందర్ రెడ్డి ప్రసంగిస్తుండగా అక్కడి స్థానిక మహిళలు కొందరు గందరగోళం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీబస్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ఫ్రీ బస్ వల్ల నష్టాలు తప్ప లాభం ఏమీ లేదని ఫ్రీ బస్సు వల్ల మహిళలు ఎక్కడైనా బస్సు ఆపితే ఆపడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ సౌకర్యం కేవలం వృద్ధులకు విద్యార్థులకు మాత్రమే వర్తించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వ్యవసాయ పంటలకు సరియైన విద్యుత్ అందకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని వారు ఆరోపించారు.



**ట్రాఫిక్ తో ఇబ్బంది పడ్డ ప్రజలు**

ఆదివారం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీనికి కారణం మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కార్నర్ మీటింగ్ నిర్వహించారు. దీని వల్ల మండల కూడలి వద్ద దాదాపు 30 నిమిషాల పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది . ఎండాకాలం కావడంతో బస్సులో కారులో ఉన్న ప్రజలు ట్రాఫిక్ జామ్ తో ఉక్కిరి బిక్కిరి అయ్యారు. ముఖ్యంగా ఆదివారం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు మండల కేంద్రానికి నిత్యవసర సరుకులకు వస్తుంటారు దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ నిర్వహించడంతో ఇంకా భారీగా ప్రజలు రావడంతో ట్రాఫిక్ జామ్ భారీగా ఏర్పడింది.



## ఎండలో తిరుగుతున్నారా.. జాగ్రత్త

- డాక్టర్ ఎన్.రాములు నాయక్ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్

**జయభేరి, దేవరకొండ :**

క్రమంగా ఎండలు పెరుగుతున్నాయి. ఎండ వేడి తీవ్రతమైన నేపథ్యంలో దాని తీవ్రత నుంచి రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని దేవరకొండ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఎన్. రాములు నాయక్ సూచించారు. అవగాహన కల్పించేందుకు పలు సూచనలు తెలిపారు. ఎండ దెబ్బ తగలకుండా బయటకి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టోపీ, గొడుగు, టవల్ ఉపయోగించాలని అన్నారు. వీలైతే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని,ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని అన్నారు. తేలికపాటి ఆహారం మాత్రమే తీసుకోవాలని, ప్రయాణంలో తాగునీటి వెంట తీసుకెళ్లాలని తెలిపారు. తరచూ నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలని అన్నారు. ఫ్రిజ్ నీరు కాకుండా మట్టి కుండ నీళ్లు వాడటం ఆరోగ్యానికి మంచిదన్నారు. వేసవిలో స్వచ్ఛమైన నీరు తాగాలని తెలిపారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని, ఎండ దెబ్బకు గురైన వారు ఓఆర్ఎస్ లేకుంటే ఒక లీటర్ నీటిలో చిటికెడు ఉప్పు, పంచదారను కలిపి తాగాలని అన్నారు. ఎండ దెబ్బ తగిలిన వారికి వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలని, మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు బయటకు వెళ్లకూడదని, ఎట్టి పరిస్థితులలోనూ నల్లటి దుస్తులు ధరించకూడదని, మద్యం, టీ, కాఫీ, శీతల పానీయాలు తాగకూడదని, మాంసాహారం, ఫ్రిడ్జ్ లలో నిల్వ ఉన్న ఆహారం తీసుకోకూడదని అన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు, ఎండలోకి వెళ్ళకూడదని అన్నారు. గుండె జబ్బులు షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగరాదని, దాహం వేసినప్పుడు కూల్డ్రింక్స్ తాగకూడదని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్యులను సంప్రదించాలని, సొంత వైద్యం చేయకూడదని సలహా ఇచ్చారు.



## నిరంతరం ప్రజాసేవకే నా జీవితం అంకితం


- కార్పోరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్

**జయభేరి, మేడిపల్లి :**



ప్రజల క్షేమం, ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల గొంతుకగా ఉంటూ డివిజన్ ను అభివృద్ధి చేసేందుకు టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరానని కార్పోరేటర్ బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ తెలిపారు. నా ఒక్క పిలుపుతో డివిజన్లోని పలు కాలనీల ప్రజలు కదం తొక్కుతూ నామీద గౌరవంతో సుమారు 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కాలనీల అధ్యక్ష కార్యదర్శులకు, డివిజన్ ప్రజలకు, పుర ప్రముఖులకు, మైనారిటీ సోదరులకు, బిఎస్ కేజీ యువసేన కు ప్రత్యేక ధన్యవాదాలు. మీ అభిమానం ఎప్పుడు ఇలాగే ఉండాలని, మీరే నాకు ఒక సైన్యం అని అన్నారు. జెండా ఏదైనా సరే ఎజెండా మాత్రం అభివృద్ధి, ప్రజాక్షేమం, ప్రజల సంక్షేమం అన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని 2వ వార్డు, 5వ వార్డులలో కార్పొరేటర్లు స్వరూప సుభాష్ నాయక్, బొడిగె స్వాతి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో తుంగతుర్తి రవి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించి వారి వారి వార్డులలోని కార్యాలయాల వద్ద భారీఎత్తున ప్రజలు ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొని కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు, రేవంతన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, స్థానికంగా ఉన్న ప్రజల కష్టాల SNDP పనులు, మేడిపల్లి నుండి వేస్తున్న ఉప్పల్ కారిడార్ పనులను రేవంతన్న దృష్టికి తీసుకెళ్లి త్వరలో ఈ పనులు పూర్తి అయ్యేలా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ సహాయంతో పూర్తి అయ్యేలాగా చర్యలుతీసుకుంటాం అని అలాగే కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీతమ్మకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కమిటీ సభ్యులు, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్లు అమర్ సింగ్, బుచ్చి యాదవ్, యాసారం మహేష్, కో ఆప్షన్ మెంబర్లు, బోడిగె రాందాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా దయాకర్ రెడ్డి, నగేష్, రమేష్, పాశం రాజు, దేశవోని శ్రీనివాస్ గౌడ్, మజర్, నాగరాజు, ఉదయ్ రాజ్ గౌడ్, అమర్ నాధ్, శ్రీను నాయక్, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్లు షారదా గౌడ్, నంధిత గౌడ్, పలు కాలనీల ప్రెసిడెంట్ లు, అసోసియేషన్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.





## ఉప్పల్ నియోజకవర్గంలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం

**జయభేరి, ఉప్పల్ :**



ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేస్తుంది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతుంది. హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 టు 7 వాకర్స్ తో కాకతీయ క్లబ్ లో మార్నింగ్ వాక్ లో భాగంగా ఆదివారం ఉదయం అనుముల కొండల్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డితో కలిసి పరమేశ్వర్ రెడ్డి, హబ్సిగూడ సీనియర్ కాంగ్రెస్ నాయకులతో ప్రచారం చేశారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంటు నుంచి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి మన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. ఇప్పుడు సునీత మహేందర్ రెడ్డిని కూడా ఇదే తరహాలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ 1 టు 7 రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజల మద్దతు మోదీకే

- పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి
- గుండ్లపోచంపల్లి బీజేపీ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు

**జయభేరి, మేడ్చల్ :**

దేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతు ప్రధాని మోదీకే ఉందని, మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి పాల్గొని నరేంద్రమోదీకి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అభివృద్ధి కొనసాగాలంటే బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. మల్కాజిగిరి ప్రజలకు అందరికి అందుబాటులో ఉండే నాయకుడు ఈటల రాజేందర్ అని ఈ ఎంపీ ఎన్నికల్లో ఈటల ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతి, నాయకులు కిషన్, సురేష్, కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుస్తాం

- అమరం మోహన్ రెడ్డి



**జయభేరి, మేడ్చల్ :**

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుస్తామని మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్ లోని పరేడ్స్ గ్రౌండ్ లో జరిగిన కేంద్రమంత్రి అమిత్ షా బహిరంగ సభకు గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ నుండి బీజేపీ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ మూడో సారి కూడా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, మోడీ మూడోసారి ప్రధాని కానున్నారని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు ఆకర్షితులై ప్రధాని నరేంద్రమోదీ కి మద్దతుగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్, నాయకులు లక్ష్మారెడ్డి, మలిగే అశోక్, శివరాజ్, కిషన్, సురేష్, శ్రీధర్, ఆంజనేయులు, నవీన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, పిఏపల్లి :**

అజ్మపురం గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతు....ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి అని ఆయన కోరారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం అని అన్నారు.విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు ఆయన అన్నారు.కాలేజీకి వెళ్లే ప్రతీ గర్ల్స్ స్టూడెంట్స్ కి ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు... ఎటూ పోయింది స్కూటీ అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెలుగూరి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యపు రావు,మాజి సర్పంచ్ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్, బొద్దుపల్లి మహేందర్, శ్రీను, వెంకటయ్య, కిషన్, శంకర్, వెంకటేష్,తదితరుల ఉన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ వార్డు లో జంగాచారి ఆధ్వర్యంలో 20వ వార్డు బండి శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం నిర్వించడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేషన్ 20 వార్డు ప్రచారం లో ముఖ్య అతిది గా పాల్గొన్న కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొనడం జరిగినది.

**జయభేరి, మేడిపల్లి**



# మరింత తగ్గనున్న రిజర్వేషన్ చార్జీలు

✍ జయభేరి, హైదరాబాద్, మే 5:

వేసవి వేళ దూర ప్రయాణం చేసే ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం రిజర్వేషన్ చార్జీలకు మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఎనిమిది రోజుల ముందు ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి మాత్రమే ఈ మినహాయింపు వర్తిస్తుందని ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు. టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం http://tsrtconline.in వెబ్ సైట్ ని సంప్రదించాలని సూచించారు. ఈ రాయితీని వినియోగించుకోవాలని ప్రయాణికులకు కోరారు.ప్రయాణికుల రద్దీ దృష్ట్యా తెలంగాణ ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్విజయవాడ రూట్ లో వెళ్లే ప్రయాణికుల కోసం ప్రతి 10 నిమిషాలకో బస్సును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మార్గంలో ప్రతిరోజు 120కి పైగా బస్సులను సంస్థ నడుపుతున్నట్లు తెలిపింది. ఇందులో లహరి ఏసీ స్లీపర్ 2, నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ 2, ఈగరుడ 10, గరుడ ప్లస్ 9, రాజధాని 41, సూపర్ లగ్జరీ 62 బస్సులున్నాయని సంస్థ ఎండీ సజ్జనార్ వివరించారు. ఈ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే వారికి 10 శాతం రాయితీని సంస్థ కల్పిస్తోందని సజ్జనార్ వెల్లడించారు. తిరుగుప్రయాణ టికెట్ పై ఈ డిస్కౌంట్ వర్తిస్తుందన్నారు.బెంగళూరుకు వెళ్లే ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్ చేసుకుంటే తిరుగు ప్రయణంపై 10 శాతం రాయితీని టీఎస్ఆర్టీసీ కల్పిస్తోంది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్లే అన్ని హైఎండ్ సర్వీసుల్లోనూ ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ రూట్లలో వెళ్లే ప్రయాణికులు ఈ 10 శాతం రాయితీని వినియోగించుకోవచ్చు.శ్రీశైలానికి ప్రత్యేక బస్సులను ప్రకటించింది తెలంగాణ ఆర్టీసీ. భక్తుల సౌకర్యార్థం శ్రీశైల పుణ్యక్షేత్రానికి సరికొత్త రాజధాని ఏసీ బస్సులను నడుపుతోందని తెలిపింది. హైదరాబాద్ నుంచి ప్రతి గంటకో బస్సును భక్తులకు అందుబాటులో ఉంచినట్లు ఎండీ సజ్జనార్ తెలిపారు.ఈ బస్సుల్లో జేబీఎస్ నుంచి రూ.524, నుంచి రూ.564 టికెట్ ధర ఉందని తెలిపారు. అత్యాధునిక హంగులతో ఘాట్ రోడ్డుకు తగ్గట్టుగా ఈ రాజధాని ఏసీ బస్సులను ప్రత్యేకంగా సంస్థ తయారు చేయించామని తెలిపారు. వేసవిలో చల్లదనం అందించే ఈ బస్సులను వినియోగించుకుని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని దర్శించుకోవాలని సంస్థ కోరుతుందని పేర్కొన్నారు. ఈ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం http://tsrtconline.in వెబ్ సైట్ ని సంప్రదించవచ్చని సూచించారు.ఆవకాయ పచ్చడి ప్రియులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ చెప్పింది. రుచికరమైన అమ్మమ్మ చేతి ఆవకాయ పచ్చడిని మీ బంధువులు, స్నేహితులకు ద్వారా సులువుగా పంపించుకోవచ్చని తెలిపింది. మీ సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ల ద్వారా ఆవకాయ పచ్చడిని బంధుమిత్రులకు చేరవేసే సదుపాయాన్ని సంస్థ కల్పిస్తోందని ఎండీ సజ్జనార్ ఇటీవలే తెలిపారు. తెలంగాణతో పాటు టీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులు తిరిగే ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలకు ఆవకాయ పచ్చడిని సంస్థ డెలివరీ చేస్తోంది. పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లైన 04023450033, 04069440000, 04069440069 ను సంప్రదించాలని సూచించారు.

# పెద్దపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం

▸▸ ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు కూలీలు మృతి



✍ జయభేరి, పెద్దపల్లి:

పెద్దపల్లి జిల్లాల్లో ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మహిళా కూలీలు మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. కూలిపనులు ముగించుకుని ఇంటికి వస్తుండగా ఈ దారుణం జరిగింది.


పెద్దపల్లి జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. సుల్తానాబాద్ మండలం మియాపూర్ వద్ద ట్రాక్టర్ బోల్తా పడడంతో ముగ్గురు మహిళా కూలీలు మృతి చెందారు. మరో నలుగురు గాయపడ్డారు. చిన్నబొంకూరు గ్రామానికి చెందిన ఏడుగురు మహిళలు మియాపూర్ లో మొక్కజొన్న కంకుల పొట్టుతీత కూలీ పనికి వెళ్లారు. పని ముగించుకుని కంకుల లోడు ట్రాక్టర్ లో తిరిగి ఇంటికి వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా పడింది. ముగ్గురు మహిళలు పోచంపల్లి రాజమ్మ(61), మల్యాల వైష్ణవి (35), బేతి లక్ష్మి (50) అక్కడికక్కడే మృతిచెందారు. పోచంపల్లి పద్మ, లక్ష్మి, విజ్జగిరి రమ, రాజమ్మ, ట్రాక్టర్ డ్రైవర్ మల్యాల వెంకటేష్ గాయపడ్డారు. వారిని స్థానికులు సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు. మృతులు, క్షతగాత్రులు అంతా ఒకే గ్రామం చిన్నబొంకూర్ కు చెందిన వారు కావడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

ట్రాక్టర్ బోల్తాపడ్డ ప్రమాదంలో మల్యాల వైష్ణవి ప్రాణాలు కోల్పోగా ఆమె భర్త వెంకటేష్ట్రాక్టర్ డ్రైవర్ గాయపడ్డారు. కూలి పనికి వెళ్లి క్షేమంగా తిరిగి వస్తారనుకున్న తల్లి ప్రాణాలు కోల్పోగా, తండ్రి గాయాలై ఆసుపత్రిపాలు కావడంతో వారి ఇద్దరు పిల్లలు కన్నీరుమున్నీరుగా విలపించారు. నాన్నా.. అమ్మకు ఏమైందని ఆరా తీస్తూ కన్నీరుమున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను కలచివేసింది. ట్రాక్టర్ పై వెంకటేష్ కూలీలను తీసుకెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా అదుపు తప్పి రోడ్డు పక్కన కాలువలోకి దూసుకెళ్లి బోల్తాపడిందని స్థానికులు తెలిపారు. ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో మృతి చెందిన ముగ్గురూ నిరుపేద కూలీలు. రెక్కాడితే గానీ దొక్కనిండని కుటుంబాలు కావడంతో మండే ఎండలను సైతం లెక్కచేయకుండా కూలీ పనికి వెళ్లారు. ట్రాక్టర్ ప్రమాదంతో ముగ్గురు మహిళలు తిరిగిరాని లోకానికి వెళ్లడంతో వారి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుల కుటుంబాలను, గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం అందజేసి, గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

# కాంగ్రెస్ 'దోపిడీ' పథకాలను మోదీ బట్టబయలు చేశారు

✍ జయభేరి, హైదరాబాద్ :





ఇటీవలి బహిరంగ సభల్లో ఏఐసీసీ నేత రాహుగాంధీ చేసిన వ్యాఖ్యలను, 2006లో జాతీయ అభివృద్ధి మండలి (ఎన్డీసీ) సమావేశంలో మాజీ ప్రధాని మన్మోహన్సింగ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను హెచ్చరించిన కాంగ్రెస్, అధికారంలోకి వస్తే, వారి సంపదను తీసివేసి, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి, చొరబాటుదారులకు, ముస్లింలకు పంచిపెడతారు. "అర్బన్ నక్సల్ భావజాలంతో నడిచే కాంగ్రెస్, మహిళల మంగళసూత్రాలను కూడా వదలదు., అతను జోడించారు. మోదీ ప్రకటనలు కాంగ్రెస్ను ఉలిక్కిపడేలా చేశాయి. భారతీయుల మధ్య చీలిక తెచ్చేందుకు, ఓటర్లను వర్గ దృక్పథం చేసేందుకు, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయంగా లబ్ది చేకూర్చేందుకు మోదీ మతాన్ని ఉపయోగించుకుంటున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపించారు. PM యొక్క ప్రకాశవంతమైన ప్రకటనను దృష్టిలో ఉంచుకుందాం.

రాహుల్ గాంధీ, అయితే మాట్లాడుతున్నారు. ఒక బహిరంగ సభలో ఇటీవల హైదరాబాద్లో, భారతీయుల సంపదను సర్వే చేసి పునఃపంపిణీ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, వెనుకబడిన కులాలు, ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు, ఇతరుల ఖచ్చితమైన జనాభా మరియు స్థితిని నిర్ణయించడానికి మొదట కుల గణనను నిర్వహిస్తుందని, దాని తర్వాత ఆర్థిక, సంస్థాగత సర్వే ఉంటుందని రాహుల్ ప్రకటించారు. తదనంతరం, భారతదేశ సంపదను పంచడానికి కాంగ్రెస్ విప్లవాత్మక బాధ్యతను తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. భారతదేశ సంపదను పునఃపంపిణీ చేస్తానని రాహుల్ గాంధీ చేసిన ప్రతిజ్ఞ, మన్మోహన్ సింగ్ ప్రకటనతో సమానంగా, "మైనారిటీలు, మతాలు, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలు అభివృద్ధి ఫలాలలో సమానంగా పంచుకునేలా అధికారం కల్పించడానికి మేము వినూత్న ప్రణాళికలను రూపొందించాలి. వనరులపై మొదటి క్లెయిమ్ కలిగి ఉండాలి, "కాంగ్రెస్ ఉద్దేశాలకు ఎటువంటి సందేహం లేదు, తార్కికంగా, రెండు ప్రకటనల గణాంకాలు మోదీ ప్రకటనలు కాంగ్రెస్ను ఉలిక్కిపడేలా చేశాయి. భారతీయుల మధ్య చిచ్చు పెట్టేందుకు, ఓటర్లను మతపరమైన ధ్రువీకరణకు, ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందేందుకు మోదీ అబద్ధాలు చెబుతున్నారని, మతాన్ని ఉపయోగించుకుంటున్నారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా ఆరోపించారు. PM యొక్క ప్రకాశవంతమైన ప్రకటనను దృష్టిలో ఉంచుకుందాం.

కాంగ్రెస్ చేసిన ఏదైనా పునర్విభజన యొక్క లబ్ధిదారులు ముస్లింలు. గత ఏడాది కాలంగా డా. జిత్నా అబాదీ, ఉత్నా హక్ అంటే హక్కులు జనాభాకు అనులోమానుపాతంలో ఉండాలి అని రాహుల్ గాంధీ పదే పదే వాదిస్తున్నారు, ప్రధాని మోదీ ఈ నినాదాన్ని కుటుంబ స్థాయికి అనువదించారు. ఎక్కువ మంది పిల్లలు (సంఖ్యలు లేదా అబాదీ) ఉన్నవారు ఏదైనా సంపద పునర్విభజనలో ఎక్కువ పొందుతారని వివరించారు. భారతదేశ పౌరులు ఎవరు... ఎవరు కాదనే విషయాన్ని గుర్తించే నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (NRC) అమలును బహిరంగంగా, తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. పౌరులు కానివారు, ముఖ్యంగా ఆర్థిక కారణాలతో దేశంలోకి చొరబడిన వారు గుర్తించబడనప్పుడు, ఇండియానా సంపద పునఃపంపిణీలో కూడా, CAA, కలిసి తీసుకుంటే, దాని సంపద పునర్విభజన యొక్క ప్రయోజనాలు మన దేశ విభజన బాధితులకు వెళ్లాలని కోరుకోవడం లేదు, కానీ ఆర్థిక కారణాల వల్ల మన దేశంలోకి చొరబడిన వారికి మాత్రమే అక్రమంగా వలస వచ్చిన వారు.. లేదా చొరబాటుదారులు కాంగ్రెస్ యొక్క సంపద పునర్విభజన ప్రయత్నానికి లబ్దిదారులుగా ఉంటారని ప్రధాన మంత్రి ప్రకటనతో ... సవరణ చట్టం (CAA), మతపరమైన మైనారిటీ సంబంధాలకు వేగవంతమైన సిటీ జెన్షిప్న అందిస్తుంది.. హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు మరియు క్రైస్తవులు వారి మతం ఆధారంగా హింసించబడుతున్న మన పొరుగువారు.. ఎన్ఆర్సికి కాంగ్రెస్ వ్యతిరేకత నుండి ఏకైక లాజికల్ ముగింపువారి సంఖ్యలకు? అదనంగా, కాంగ్రెస్ పౌరసత్వాన్ని వ్యతిరేకిస్తుంది.. సాంస్కృతిక, మతపరమైన కారణాల కోసం వెండిని ఆభరణాలుగా, సరుకులుగా (కడ్డీలు, నాణేలు) కాదు. ఉదాహరణకి. హిందువులు దంతెరాస్ వంటి పండుగల సమయంలో బంగారం, వెండిని కొనుగోలు చేయడం శుభప్రదంగా భావిస్తారు, ఎందుకంటే ఇది శ్రేయస్సు, అదృష్టాన్ని తెస్తుంది. హిందూ వివాహిత స్త్రీలు సంపాదించే మొదటి బంగారు ఆభరణం మంగళసూత్రం. కాబట్టి, ఒకరి సంపదను తీసివేయడం వల్ల ఏమి జరుగుతుందో మోదీ వివరించవలసి వచ్చినప్పుడు, అతను చాలా ఉదాహరణ లను ఉపయోగించాడు. భారతదేశంలో మహిళలు/పురుషులు దామాషా ప్రకారం వాటా పొందుతారుఘటనపై కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసిందా? కాదు. అంతే కాదు, దాని మిత్రపక్షాలలో ఒకటైన ద్రవిడ మున్నేట్ర ఖజగం (DMK) సనాతన ధర్మాన్ని నిర్మూలించే దేశానికి పిలుపునిచ్చినప్పుడు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు హాజరు కావడానికి పరీక్ష హాలీస్లో ప్రవేశించే ముందు స్త్రీలు తమ పురుషుడి గాల్సూత్ర, గాజులు, మెట్టెల్ (టీ రింగ్లు) కూడా తీసివేయాలి. హిందూ స్త్రీల మతపరమైన మనోభావాల కోసం పరిపాలనలో 3 ఉంటే ఇది జరుగుతుందా?

ప్రధాని మోదీ మంగళసూత్ర వ్యాఖ్యకు సంబంధించి, భారతీయులు తమ సంపదను ఎక్కువగా భూమిలో కలిగి ఉన్నారనేది అందరికీ తెలిసిందే. మరియు బంగారం/ వెండి. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల మాదిరిగా కాకుండా, భారతీయులు, ముఖ్యంగా హిందువులు, ఎక్కువ మంది భారతీయులు, బంగారం, అర్థం అవుతుంది. కాంగ్రెస్ తక్షణమే ప్రధానమంత్రి మంగళసూత్ర ఉదాహరణపై దృష్టి పెట్టింది. స్త్రీ మంగళసూత్రాన్ని లాక్కోవడం ఆమెను వితంతువుని చేస్తుందని అతనికి తెలియదా? అతను రాజకీయ పాయింట్లు సాధించడానికి మతపరమైన మనోభావాలను కలపడం దారుణం కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ కానీ, కాంగ్రెస్ హిందువుల మతపరమైన మనోభావాలకు, ముఖ్యంగా మంగళసూత్నాకు విలువ ఇస్తుంటే, భారతీయులకు తెలిసే అవకాశం గత సంవత్సరం మాత్రమే, తెలంగాణా అధికారులు హిందూ బలవంతం చేశారు.

కొందరు కాంగ్రెస్ నేతలు కూడా ఈ వ్యాఖ్యలను సమర్థించారు. ప్రధానంగా బిజెపి మరియు నేషనల్ డెమోక్రటిక్లో దాని మిత్రపక్షాలు అయినప్పటికీ, ప్రధానమంత్రి, భారతీయ జనతా పార్టీని మతతత్వమని ఆరోపించడం కాంగ్రెస్కు దమ్ముంది. యూనిఫాం సివిల్ కోడ్ కోసం పిలుపునిచ్చిన కూటమి (ఎన్డిఎ) భారతదేశాన్ని మతతత్వ కోణంలో చూస్తుంది, ముఖ్యంగా శాంతింపజేసే దుష్ప్రచారాన్ని ఆశ్రయించింది. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో పోల్చిచూస్తే, ఆయన వ్యాఖ్యలను ఖండించాల్సిన అవసరం కాంగ్రెస్కు ఎప్పుడూ .ప్రయత్నించలేదు, ముస్లింలకు, కూడా అన్యాయం జరుగుతోంది. కాంగ్రెస్ యొక్క మతతత్వ మరియు బుజ్జగింపు ఎజెండాను ప్రధానమంత్రి సరిగ్గానే చెప్పారు ఈ ఎన్నికల పోరాటం. కాంగ్రెస్ అజెండా బుజ్జగింపు, పునర్విభజనకు మధ్య బిజెపి, ఎన్డిఎల సబ్కా సాథ్ ఎజెండా, అభివృద్ధి విషయాలను ప్రధానమంత్రి మోదీ సహేతూకంగావివరించారు.

✍ ఏ. ప్రశాంత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్

# లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు

▸▸ ఏవరికి లాభం .. రాజకీయవర్గాల్లో చర్చ

✍ జయభేరి, న్యూ డిల్లీ, మే 5:



దేశంలో ఇప్పటిదాకా రెండు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు.

మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాందోళనలు నెలకొన్నాయి.

అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం విశేషంగా చెప్పవచ్చు. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గం. దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం సరైన నిర్ణయమనే చెప్పక తప్పదు.



# లక్నోపై ఘనవిజయం

- కోల్‌కతా టాప్ షో..
- దంచికొట్టిన నరైన్
- రాణించిన చక్రవర్తి, హర్షిత్

ఐపీఎల్ 17లో అంచనాలకు మించి రాణిస్తున్న మాజీ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) మరోసారి సమిష్టి ఆటతో ఘనవిజయాన్ని నమోదుచేసింది. సునీల్ నరైన్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. సిక్సర్ల సునామీతో లక్నో బౌలర్లపై విరుచుకుపడి ఆ తర్వాత ప్రత్యర్థి బ్యాటర్లకు కళ్లెం వేశాడు. హర్షిత్ రాణా, ఆండ్రీ రస్సెల్, వరుణ్ చక్రవర్తి కట్టడిచేయడంతో లక్నోకు మరో పరాభవం ఎదురైంది. 8వ విజయంతో 16 పాయింట్లు సాధించిన కోల్‌కతా ప్లేఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకోవడంతో పాటు పాయింట్ల పట్టికలో రాజస్థాన్‌ను వెనక్కినెట్టి అగ్రస్థానంలో నిలిచింది.

కోల్‌కతా నైట్ రైడర్స్ మరోసారి సమిష్టి ప్రదర్శనతో రాణించి ఐపీఎల్ 17 ప్లేఆఫ్స్ బెర్తును ఖాయం చేసుకుంది. లక్నో వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌ను 98 పరుగుల తేడాతో చిత్తుచేసింది. ఈ సీజన్‌లో ఓపెనర్‌గా వస్తూ శివాలెత్తుతున్న సునీల్ నరైన్ (39 బంతుల్లో 81, 6 ఫోర్లు, 7 సిక్సర్లు) వీరవిహారానికి తోడు మిగిలిన బ్యాటర్లంతా తలా ఓ చేయి వేయడంతో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు చేసింది. ఛేదనలో లక్నో ఆరంభం నుంచే క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి 16.1 ఓవర్లలో 137 పరుగులకే ఆలౌట్ అయింది. స్టోయినిస్ (21 బంతుల్లో 36, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) ఫర్వాలేదనిపించాడు. హర్షిత్ (3/24), చక్రవర్తి (3/30), రస్సెల్ (2/17) లక్నోను కట్టడి చేశారు. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' నరైన్.. బౌలింగ్‌లో 4 ఓవర్లు వేసి 22 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీశాడు.

కేకేఆర్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ (14 బంతుల్లో 32, 5 ఫోర్లు, 1 సిక్స్) తొలి ఓవర్లోనే రెండు ఫోర్లతో బాదుడుకు తెరతీశాడు. నవీన్ ఉల్ హక్ మూడో ఓవర్లో రెండు బౌండరీలతో హిట్టింగ్‌కు దిగిన నరైన్.. మోహ్సిన్ మూడో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు, ఓ సిక్సర్‌తో రెచ్చిపోయాడు. సాల్ట్ ఔట్ అయినా నరైన్ విధ్వంసం ఆగలేదు. 27 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసిన అతడు స్టోయినిస్ 11వ ఓవర్లో మూడు సిక్సర్లతో కేకేఆర్ స్కోరు వేగాన్ని పెంచాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ (32)తో కలిసి రెండో వికెట్‌కు 79 పరుగులు జోడించాడు. ధాటిగా ఆడే క్రమంలో అతడు ఔట్ అయినా ఆఖర్లో శ్రేయస్ (23), రమణ్‌దీప్ సింగ్ (6 బంతుల్లో 25 నాటౌట్, 1 ఫోర్, 3 సిక్సర్లు) దంచడంతో కోల్‌కతా మరోసారి భారీ స్కోరుచేసింది.

కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రెండో ఓవర్లోనే ఓపెనర్ అర్షిన్ కులకర్ణి (9) వికెట్‌ను కోల్పోయిన లక్నోను కెఎల్ రాహుల్ (25), మార్కస్ స్టోయినిస్ నిలబెట్టే యత్నం చేశారు. కానీ హర్షిత్ రాణా 8వ ఓవర్లో రాహుల్ ఔట్ కాగా స్టోయినిస్‌ను రస్సెల్ పెవిలియన్ చేర్చాడు. దీపక్ హుడా (5), నికోలస్ పూరన్ (10), బదోని (15), టర్నర్ (16), కృనాల్ (5) విఫలమయ్యారు.

**సంక్షిప్త స్కోర్లు**

కోల్‌కతా: 20 ఓవర్లలో 235/6 (నరైన్ 81, సాల్ట్ 32, నవీన్ 3/49, యుధ్‌వీర్ 1/24). లక్నో: 16.1 ఓవర్లలో 137 (స్టోయినిస్ 36, రాహుల్ 25, హర్షిత్ 3/24, చక్రవర్తి 3/30)



# పిల్లలకు తల్లిదండ్రులు తప్పక నేర్పాల్సినవి

చిన్నప్పుడు పిల్లలకు తల్లిదండ్రులే రోల్ మోడల్. అలాంటివారు పిల్లలకు కొన్ని విషయాలు తప్పకుండా నేర్పించాలి. ఎందుకంటే పేరెంట్స్ చెబితేనే పిల్లలు వింటారు.

జీవితంలో ఎదగాలంటే చిన్నప్పుడు పిల్లలకు వేసే మార్గమే దారిచూపిస్తుంది. లేదంటే పిల్లలు తప్పు దారి నడిస్తే వారి జీవితం పాడవుతుంది. ఉందుకే చిన్నప్పుడే తల్లిదండ్రులు ప్రతీ విషయాన్ని జాగ్రత్తగా చెప్పాలి.

లేదంటే పిల్లలు సరైన మర్గంలో వెళ్లలేరు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి వ్యక్తిగా ఎదగడానికి నేర్పించాల్సిన కొన్ని విషయాలు ఇక్కడ ఉన్నాయి. పిల్లలు ఉన్నతంగా ఆలోచించాలి అంటే ఇవి వారికి ఉపయోగపడతాయి.

పిల్లల అభివృద్ధిలో పేరెంటింగ్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి మర్యాదలు, సరైన వైఖరిని నేర్పించడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు మంచి రోల్ మోడల్‌గా ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే పిల్లలను చూసే తల్లిదండ్రులు చాలా విషయాలను నేర్చుకుంటారు. వారు పైకి ఉన్నతంగా ఎదగాలి అంటే తప్పకుండా మీరు సరైన విలువలు నేర్పించాలి.

భవిష్యత్తులో మంచి వ్యక్తులుగా ఎదగాలని పిల్లలకు నేర్పించాలి. గొప్ప గొప్ప వ్యక్తుల జీవిత కథలను చిన్నప్పటి నుంచే వినిపించాలి. చిన్నారుల ముందు మంచిగా ప్రవర్తించాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ముందు చేసే, చెప్పే లేదా ప్రవర్తించే వాటిని పిల్లలు మోడల్ చేస్తారు.

పిల్లలు పెద్దయ్యాక ఎలా ప్రవర్తిస్తారు. పిల్లలకు ప్రాథమిక జీవన నైపుణ్యాలను నేర్పడంలో తల్లులు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లే, బయట ప్రపంచంలో వారికి సహాయపడే పాఠాలను పిల్లలకు నేర్పించడంలో తండ్రి ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. తండ్రులు తమ పిల్లలకు కూడా కచ్చితంగా మంచి విషయాలను నేర్పించాలి.

తండ్రులు తమ పిల్లలకు నేర్పించవలసిన ముఖ్యమైన విషయాలలో ఒకటి ఇతరులను గౌరవించడం గురించి చెప్పాలి. తల్లిదండ్రులు ఇంట్లో ఒకరినొకరు గౌరవంగా చూసుకుంటే, పిల్లలు కూడా తమ చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరినీ గౌరవించడం ప్రారంభిస్తారు. వయస్సు లేదా ఇతర భేదాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరినీ గౌరవించడం పిల్లలకు నేర్పించాలి.

తండ్రులు తమ పిల్లలకు తమ తప్పులను అంగీకరించమని ఎల్లప్పుడూ నేర్పించాలి. తండ్రి మొండిగా ఉండి తప్పులు ఒప్పుకోకుంటే పిల్లలకు కూడా ఇదే అలవాటు అవుతుంది. ఇంట్లో వాదనల సమయంలో కోపం చూపిస్తే పిల్లలు ఆ ప్రవర్తనను ఆదర్శంగా తీసుకుని, తమను తాము రక్షించుకునే అలవాటును పెంచుకుంటారు. పొరపాట్లను అంగీకరించడం వల్ల పిల్లలు జీవితంలో గొప్పవారు అవుతారని పిల్లలకు నేర్పించాలి.

వైఫల్యాన్ని తప్పుగా లేదా చెడుగా చూడకూడదని పిల్లలకు నేర్పించడం చాలా ముఖ్యం. అపజయం జీవితంలో ఒక భాగమని, అపజయమే విజయానికి మొదటి మెట్టు అని పిల్లలకు నేర్పించాలి. అపజయంలేని విజయం గర్వాన్ని ఇస్తుందని పిల్లలకు నేర్పించాలి. అనుభవాలు నేర్పే పాఠాల గురించి గొప్పగా చెప్పాలి.

ఓడిపోవడం వల్ల నష్టమేమీ లేదని తండ్రులు తమ పిల్లలకు ఎప్పుడూ నేర్పించాలి. వారు తిరస్కరణను ఎదుర్కోవటానికి ఇష్టపడరు లేదా భయపడతారు. కష్టపడి, నిరంతర శ్రమతో విజయం సాధించవచ్చని పిల్లలకు కూడా నేర్పించాలి. ఓడిపోయినా, గెలిచినా గెలుపై వైపునకు సాగాలి అని పిల్లలకు పాఠాలు చెప్పాలి. అప్పుడే వారు బాగుపడతారు.



## ఆరోగ్యాన్ని పాడు చేసే ఫ్యాషన్ ఐటమ్స్

రోజువారీ జీవితంలో మనం ఉపయోగించే కొన్ని ఫ్యాషన్ వస్తువులు ఉన్నాయి. అవి మన ఆరోగ్యం మీద ప్రభావం చూపిస్తాయి.

ఫ్యాషన్ అనేది సెక్సీగా, హాట్ గా ఆకర్షణీయంగా ఉంటుంది. అందరి ముందు ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ఇందుకోసం మనం కొన్ని ఫ్యాషన్ వస్తువులు కొంటాం. కానీ కొన్నిసార్లు ఫ్యాషన్ హానికరం కావచ్చు. మిమ్మల్ని ఆకర్షణీయంగా కనిపించే కొన్ని విషయాలు మీకు కీళ్లనొప్పులు కలిగిస్తాయి. ఇది మీ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. చాలా మంది ట్రెండీ లుక్‌లో కనిపించేందుకు వివిధ రకాల వస్తువులు వాడుతారు. ఇందుకోసం ఇబ్బందులు కూడా పడతారు. కానీ ఆరోగ్యాన్ని కూడా పాడు చేసుకుంటున్నారు అనే విషయాన్ని మాత్రం గుర్తుపెట్టుకోవాలి.

ఇది మీరు అనుకున్నదానికంటే ఎక్కువ ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. ఉదాహరణకు మీరు వేసుకునే చెప్పులతో పాదంలో ఉన్న అసౌకర్యాన్ని విస్మరిస్తారు. అయితే ఎందుకో ఆలోచించండి. మీ ఆరోగ్యానికి హాని కలిగించే, తీవ్రమైన నొప్పిని కలిగించే ఆరు రకాల బట్టలు మీ గదిలో ఉన్నాయి అంటే మీరు నమ్మకపోవచ్చు. వాటి గురించి తెలుసుకోండి. వాటిని పూర్తిగా నివారించడం సాధ్యం కానప్పటికీ, ఇది చదివిన తర్వాత అవసరమైనప్పుడు మాత్రమే వాటిని ధరించండి.

**పెన్సిల్ హీల్స్**

ఇవి ఆకర్షణీయంగా కనిపిస్తాయి. మీ ఎత్తుకు మరికొద్దిగా ఎత్తును జోడించడంలో సహాయపడతాయి. కానీ హీల్స్ ధరించడం హానికరమని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది మీ శారీరక స్థితిని ప్రభావితం చేస్తుంది. తీవ్రమైన ఆర్థరైటిస్‌కు కారణం కావచ్చు. పెన్సిల్ హీల్స్ వేసుకునే అమ్మాయిలకు మోకాళ్లలో లిగమెంట్ల సమస్య వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు మడమ నొప్పి సమస్యను కూడా ఎదుర్కొంటారు.

**శాటిన్**

శాటిన్ లేదా లేస్ లోదుస్తులను నిరంతరం ఉపయోగించడం వల్ల కూడా సమస్యలు వస్తాయి. ఈ బట్టలు ఈస్ట్ లేదా ఫంగస్ పెరగడానికి కారణమవుతాయి. ఈ కారణంగా మహిళలు కాటన్ ప్యాంటీని ధరించాలి. అవసరమైనప్పుడు మాత్రమే ధరించాలి.

**స్లిమ్మింగ్ లోదుస్తులు**


పొట్ట ఎత్తుగా ఉంటే దాచుకోవడానికి ఇలాంటి దుస్తులు వేసుకోవడం మామూలే. పొట్ట లేనట్టుగా చిన్నదిగా అనిపించినప్పటికీ, అది మీ పొత్తికడుపుపై కూడా ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది మీ జీర్ణక్రియ, శ్వాసతో సమస్యలను కలిగిస్తుంది. వేరే అవకాశం లేనప్పుడు మాత్రమే వాటిని ధరించాలి.


**స్కిన్నీ జీన్స్**

స్కిన్నీ జీన్స్ అనేది దుస్తులలో హాట్ ఐటెమ్. కానీ అందంగా కనిపించేందుకు ఇది వేసుకుంటే.. మీ తొడలకు హాని కలిగిస్తుంది. టైట్ జీన్స్ మీ తొడలను తిమ్మిరి చేసేలా చేస్తుంది. వాటిని విప్పుతున్నప్పుడు చర్మంపై దద్దుర్లు తరచుగా కనిపిస్తాయి.

**బ్రాలు**

మహిళలు బ్రాలు ధరించడం వలన కూడా ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. అన్ని బ్రాలు హానికరం కాదు. కొన్ని రకాల బ్రాలు ఒత్తిడిని కలిగిస్తాయి. ఇది కండరాల మీద ప్రభావం చూపిస్తుంది. కాబట్టి మహిళలు సరైన సైజు బ్రా ధరించేలా చూసుకోవాలి.






# నా పేరు వెనుక చాలా కథ..

'ప్రేమలు' సినిమాతో యువతరం అంతా మమిత ప్రేమలో పడిపోయారు. ఇన్‌స్టాలో ఆమె రీల్స్‌కి ఉన్న ఫాలోయింగ్ మామూలుగా లేదు. సోషల్ మీడియా సంచలనంగా మారింది మమిత. ప్రస్తుతం మలయాళంతోపాటు తమిళంలో కూడా సినిమాలు చేస్తున్నది మమిత. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో తన పేరుకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'నిజానికి నా పేరు నమిత. మమిత కాదు. నేను పుట్టినప్పుడు హాస్పిటల్ సిబ్బంది బర్త్ సర్టిఫికెట్‌లో నా పేరును మమితగా నమోదు చేశారు. నేను స్కూల్‌లో చేరేటప్పుడు ఈ పొరపాటు వెలుగు చూసింది. ఇంట్లో అందరూ షాక్. ఇక చేసేది లేక మమితగానే స్కూల్లో జాయిన్ అయ్యాను. మమిత అంటే మిఠాయి అని అర్థం.' అంటూ చెప్పుకొచ్చింది మమిత. ఇంకా చెబుతూ 'ప్రేమలు' నా తొలి సినిమా అని అందరూ అనుకుంటున్నారు. నిజానికి అది నా పదహారో సినిమా. మలయాళంలో ఇప్పటికే చాలా సినిమాలు చేశాను.' అని అందంగా నవ్వేసింది మమిత.



# అమ్మకు గొప్ప గిఫ్ట్ ఇవ్వబోతున్నా..

పరిణీతీ చోప్రా అమ్మకూచి. ఆమెకు తన తల్లి రీనా చోప్రా అంటే అపారమైన ప్రేమ. వారిద్దరి అనుబంధం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'అమ్మ నాకు మంచి ఫ్రెండ్. నాపై ఆమె చూపిస్తున్న ప్రేమను జీవితంలో మరిచిపోలేను. తనకెప్పుడూ రుణపడే ఉంటాను. మా అమ్మది చిన్నపిల్ల మనస్తత్వం. ఇప్పటికీ నేనే చాలా నేర్పుతుంటాను. కొన్ని సందర్భాల్లో నేను తల్లిగా, ఆమె కూతురిగా మారిపోతుంటాం. నాకు స్కూబా డైవింగ్ బాగా వచ్చు. అమ్మకు్కూడా నేర్పించా. తను కూడా ఇప్పుడు బాగా స్కూబా ఆడుతుంది. అంతేకాదు, భౌతికంగా ఇద్దరం దూరంగా ఉన్నా. ఆన్‌లైన్‌లో కలిసే ఉంటాం. దూరంగా ఉండి కూడా గేమ్స్ ఆడుకుంటాం. ఈ నెల 12న మదర్స్ డే. ఆ రోజున అమ్మకు గొప్ప గిఫ్ట్ ఇవ్వబోతున్నాను. అదేంటో ఇప్పుడే చెప్పను.. సస్పెన్స్' అని చెప్పుకొచ్చింది పరిణితి చోప్రా.



# గేమ్‌చేంజర్ షూటింగ్..

'గేమ్‌చేంజర్' సినిమా విషయం ఎప్పటికప్పుడు కొత్త అప్‌డేట్లు వెలుగు చూస్తున్నాయి. సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉండటంతో గాసిప్పులు కూడా అదే స్థాయిలో హల్‌చల్ చేస్తున్నాయి. రీసెంట్ అప్‌డేట్ ప్రకారం ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సోమవారం మొదలుకానున్నదట. ప్రధాన తారాగణం మొత్తం ఈ షెడ్యూల్‌లో భాగం కానున్నారట. కథ ప్రకారం ఇది కీలకమైన షెడ్యూల్ అని, ఈ షెడ్యూల్‌లోనే రామ్‌చరణ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని దర్శకుడు శంకర్ తెరకెక్కించనున్నారని సమాచారం. అంచనాలకు తగ్గట్టుగా భారీ వాణిజ్య విలువలతో రూపొందుతోన్న ఈ సినిమాలో రామ్‌చరణ్ తండ్రికొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తండ్రి పాత్రకు జోడీగా అంజలి, కొడుకు పాత్రకు జోడీగా కైరా అద్వానీ నటిస్తున్నారు. శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, నవీన్‌చంద్ర ఇందులో కీలక పాత్రధారులు. తమన్ స్వరాలందిస్తున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా




# ప్రేమ పాఠశాల

నవీద్‌ఖాన్, స్నేహ శర్మ జంటగా నటిస్తున్న చిత్రం 'ది స్కూల్'. 'ప్లేస్ ఆఫ్ లెర్నింగ్' అనేది ఉపశీర్షిక. వాల్మీకి దర్శకుడు. శివ రెమిడాల నిర్మాత. ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి టీఎఫ్‌సీసీ మెంబర్ పద్మిని నాగులపల్లి కెమెరా స్విచాన్ చేసి యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. సహజత్వం ఉట్టిపడేలా సినిమాను తీయగల దర్శకుడు వాల్మీకి అని, వాస్తవసంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం కచ్చితంగా విజయాన్ని సాధిస్తుందని హీరో నవీద్ ఖాన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా దర్శక, నిర్మాతలు కూడా మాట్లాడారు. ఇంద్రజ, కృష్ణభగవాన్, రాజారవీంద్ర, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: విజయ్ ఠాకూర్. మాటలు, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం: వాల్మీకి.





# రెండేళ్లకే బ్రేకప్..

బాలీవుడ్‌లో ఎక్కువగా వినిపించే పేర్లలో అనన్య పాండే ఒకరు. చేసిన సినిమాలు హిట్ అయినా.. కాకపోయినా.. ఎప్పుడూ ఏదో ఒక టాపిక్‌తో ఆమె పేరు వినిపిస్తూనే ఉంటుంది. ముఖ్యంగా బాలీవుడ్ హీరో ఆదిత్యరాయ్ కపూర్‌తో ఆమె ప్రేమాయణంపై కొద్దిరోజులుగా రూమర్స్ వస్తూనే ఉన్నాయి. చాలా రోజులుగా వీరిద్దరూ కలిసి ఈవెంట్స్, రెస్టారెంట్స్, పార్టీల్లో కనిపించారు. దీంతో వీళ్లిద్దరూ నిజంగానే లవ్ బర్డ్స్ అని బీటౌన్ కన్ఫార్మ్ చేసేసింది. అయితే ఈ జంట ఇప్పుడు విడిపోయిందట. రెండేండ్ల ప్రేమకు వీళ్లిద్దరూ బ్రేకప్ చెప్పారనే వార్త ఇప్పుడు బీటౌన్ సర్కిల్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. ఆదిత్యరాయ్ కపూర్, అనన్య బ్రేకప్ విషయాన్ని వాళ్ల సన్నిహితుడు ఇటీవల ధృవీకరించాడు. ఒక చిట్‌చాట్‌లో పాల్గొన్న అతను.. ఆదిత్య, అనన్య ఇద్దరూ నెల క్రితం విడిపోయారని క్లారిటీ ఇచ్చారు. వాళ్లిద్దరూ చాలా క్లోజ్‌గా ఉండేవారని.. ఒకరితో మరొకరు చాలా అన్యోన్యంగా ఉండేవారని చెప్పాడు. కానీ ఇలా సడెన్‌గా విడిపోవడం మా అందరికీ షాకిచ్చిందని పేర్కొన్నాడు. ప్రస్తుతం అనన్య మూవ్ ఆన్ అయ్యేందుకు ప్రయత్నిస్తుందని అన్నాడు. బ్రేకప్ గాయం ఆమెకు గట్టిగా తగిలిందని.. ఆ బాధను మరిచిపోయేందుకు పెంపుడు జంతువులతో ఎక్కువ సమయం గడుపుతోందని చెప్పాడు. ఆదిత్యరాయ్ కపూర్ కూడా మెచ్యూరిటీతో పరిస్థితిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నాడు. అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్ వేడుకలో ఆదిత్య రాయ్ కపూర్, అనన్య పాండే చివరిసారిగా కలిసి కనిపించారు. ఆ తర్వాత ఎక్కడ కూడా జంటగా కనిపించలేదు. ప్రీ వెడ్డింగ్ వేడుకలో పాల్గొని ముంబై వచ్చిన తర్వాతే తమ రిలేషన్‌కు ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారట. అనన్య సన్నిహితులు చెప్పిన దాని ప్రకారం మార్చిలోనే వీరిద్దరూ విడిపోయినట్లు తెలుస్తోంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com